
RNI NO : TELTEL/2023/88524

మెదక్ దినపత్రిక

దిన పత్రిక



ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 289
సోమవారం, అక్టోబర్ 05, 2026 , పేజీలు - 4 వెల : 2/-

'చుట్టమల్లే' పాట డీప్ ఫేక్ మార్ఫింగ్..

హైదరాబాదులో కేసు నమోదు



హైదరాబాద్:
మీడియాలో కలకలం సృష్టించింది. ఈ ఘటనపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జాన్వీని అభ్యంతరకర రీతిలో చిత్రీకరిస్తూ రూపొందించిన ఈ నకిలీ వీడియోపై టాలీవుడ్ ప్రముఖులు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, జూనియర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ నటించిన 'దేవర' చిత్రంలోని 'చుట్టమల్లె' పాటలో ఉన్న కొన్ని సన్నివేశాలతో అశ్లీల వీడియో రూపొంది ంచారు. ఏఐ టెక్నాలజీని ఉపయోగించి, పాట లోని దృశ్యాలను మార్ఫింగ్ చేసి, జాన్వీ కపూ ర్‌ను అసభ్యంగా చూపించేలా ఒక నకిలీ వీడియోను సృష్టించారు. ఈ క్లిప్‌ను సోషల్ మీడియాలో విపరీతంగా సర్క్యులేట్ చేయడం తో ఇది పెద్ద వివాదంగా మారింది.ఈ మార్ఫిం గ్ వీడియోపై 'దేవర' కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి నకిలీ వీడియోలు సృష్టించడం, వాటిని ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. ఈ అకృత్యానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఆయనతో పాటు మెగాస్టార్ చిరం జీవి, విజయ్ దేవరకొండ వంటి పలువురు అగ్ర తారలు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. జాన్వీకి తమ మద్దతు ప్రకటించారు. ఏఐ టెక్నాలజీని ఇలాంటి నీచమైన పనులకు వా డుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని, కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో భారత్

ముందంజలో ఉంది

- పాల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలి
- రూ.400 కోట్లతో అమూల్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు పరిశ్రమలకు పూర్తి సహకారం అందిస్తాం: మంత్రి శ్రీధర్ బాబు

మెదక్ జిల్లా, అక్టోబరు :
ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో భారతదేశం ముందంజలో ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శ్వేత విప్లవంలో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. (ఆదివారం) మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని బ్రహ్మణపల్లిలో అమూల్ సంస్థకు చెందిన తొలి అత్యాధునిక ప్లాంట్‌కు (సాబర్ డైరీ తెలంగాణ ప్రాజెక్ట్) భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, ?ఎంపీ రఘునందన్ రావు, కంపెనీ చైర్మన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు.తెలంగాణ నడిబొడ్డున తూప్రాన్‌లో అమూల్ డెయిరీ ఏర్పాటుకు భూమి పూజ చేశామని కిషన్‌రెడ్డి తెలిపారు. రూ.400 కోట్లతో ఈ పరిశ్రమను ఏర్పాటు



చేస్తున్నారని వెల్లడించారు. వచ్చే 18 నెలల్లో ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తవుతుందని చెప్పుకొచ్చారు. ఈ పరిశ్రమతో స్థానిక యువత, మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అన్నారు. తెలంగాణలో ఇలాంటి పరిశ్రమలు రావడం సంతోషకరమైన విషయమని చెప్పారు. గ్రామాల్లో కో ఆపరేటివ్ సోసైటీలో రాజకీయాలు చేరిపోయి నిర్వీర్యం అయ్యాయని తెలిపారు. ఈ సహకార సంఘాలను పునర్నిర్మాణం చేసుకోవాల ని సూచించారు. రైతులంతా కలిసి ఓ కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని అన్నారుసహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మెరుగుపరుస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. కేంద్రప్రభుత్వం కొత్తగా కో ఆపరేటివ్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిందని వెల్లడించారు. గతంలో ఈ శాఖ లేదని.. దీని ప్రాధాన్యం గుర్తించి అమిత్ షాను మంత్రిగా చేసిందని ప్రస్తావించారు. పాల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి అమిత్ షా అందరూ సీఎంలతో మాట్లాడుతున్నారని తెలిపారు. తెలంగాణలో 1525 కొత్త కో ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.తమ ప్రభుత్వం నుంచి పరిశ్రమలకు పూర్తి సహకారం ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. తెలంగాణలో విజయ డైరీపై పాడి రైతులు ఆధారపడి ఉన్నారని తెలిపారు. అమూల్ డైరీకి గొప్ప చరిత్ర ఉందని చెప్పుకొచ్చారు. ఎంపీ రఘునందన్ రావు ప్రతిపాదన పెట్టగానే తాము అమలు చేశామని వివరించారు. రైతులకు మేలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. పాడి రైతులకు పాల మద్దతు ధర పెంచామని చెప్పుకొచ్చారు. ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఇబ్బంది పడకుండా కొత్త ఆదాయ వనరులు వెతుక్కోవాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

ఓటమి భయంతోనే ఉపఎన్నికలను

అడ్డుకుంటున్నారు



హైదరాబాద్, అక్టోబర్ 04:
ఖైరతాబాద్ శాసనసభ ఉపఎన్నికల్లో ఓటమి ఎదురవుతుందనే భయంతోనే కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నిక జరగకుండా అడ్డుకునేందుకు పిటి షన్లు వేయిస్తోందని బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో విమర్శించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేక రుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడాన్ని ఎంపీ డీకే అరుణ తీవ్రంగా తప్పుపట్టారు. గతంలో పార్టీ ఫిరాయింపులను తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక సిగ్గులేకుండా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకుంటోందని మండి పడ్డారు. ప్రస్తుతం ఆ ఎమ్మెల్యేలు తాము ఏ పార్టీలో ఉన్నామో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో అద్భుత పాలన అందిస్తున్నామని, ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలు.. మళ్లీ ప్రజల్లోకి వెళ్లేందుకు ఎందు కు భయపడుతున్నారని ప్రశ్నిం చారు. పాలనపై నమ్మక ముంటే, ఫిరాయింపు ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించి ఉపఎన్నికల్లో పోటీకి నిలబెట్టాలని సవాల్ విసిరారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలూ లోపాయికారీ ఒప్పందంతో పనిచేస్తూ రాష్ట్రాన్ని తీవ్రంగా అప్పులపాలు చేశాయని, అభివృద్ధిని కుంటుపరిచాయని డీకే అరుణ ఆరోపించారు. గతంలో ఖైరతాబాద్ సీటును బీజేపీ గెలుచుకుందని, రాబోయే రోజుల్లోనూ అక్కడ కమలం జెండానే ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఏ పార్టీ ఉన్నా.. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు సమకూరుస్తోందని స్పష్టం చేశారు.స్వార్థ రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రజలు తగిన బుద్ధి చెప్పక తప్పదని డీకే అరుణహెచ్చరించారు.

రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి

చంద్రబాబుకు పంపిస్తున్నాడు




- రాష్ట్రంలో కరవు మండలాలను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్
- రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ హామీ ఏమైందని సూటి ప్రశ్న

హైదరాబాద్, అక్టోబర్ 04:
రాష్ట్రం కరువుతో అల్లాడుతోందని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తక్షణమే కరువు మండలాలను ప్రకటించాలం టూ ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు 20 అడుగులు పడిపోయాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుణ యాగం చేసినా.. వర్షాలు పడక పోవడంతో ఆయన చేతులెత్తేశారని వ్యంగ్యంగా అన్నారు. ఆదివారం టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో 6 గంటలకు మించి విద్యుత్ ఇవ్వడం లేదని రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు.విద్యుత్ కోతలు నిరూపిం చేందుకు సీఎం రేవంత్ స్వగ్రామం కొండా రెడ్డిపల్లికి రమ్మన్నా వస్తానంటూ ఆయనకు కవిత సవాల్ విసిరారు. ప్రభుత్వం ఏం చేసైనా రైతులకు కరెంట్ ఇచ్చి తీరాల్సిందేనని సీఎం రేవంత్‌కి స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నదుల్లో నిండుగా నీళ్లున్నా రాష్ట్రంలోని ప్రాజెక్టులను వాటితో నింపలేదని ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని టీఆర్ఎస్ చీఫ్ కవిత ప్రశ్నించారు.

సింగీతం శ్రీనివాసరావు మృతి సినీ పరిశ్రమకు

తీరని లోటు



హైదరాబాద్, అక్టోబర్ 4:
ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన సీఎం.. భారతీయ సినీ రంగానికి సింగీతం శ్రీనివాస రావు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తనదైన శైలిలో ఎన్నో విలక్షణ చిత్రాలను తెరకెక్కించి సినీ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన సింగీతం శ్రీనివాసరావు సేవలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ఆయన మరణం భారతీయ చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటని అన్నారు.సింగీతం శ్రీనివాసరావు మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు ఈ విషాద సమ యంలో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. సింగీతం శ్రీనివాసరావు సినీ రంగానికి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని సీఎం పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢసానుభూతి తెలియజేశారు.

మెట్రో-ఆర్టీసీ ప్రయాణానికి కామన్ పాస్.. భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆవిష్కరణ



హైదరాబాద్, అక్టోబర్ 2: భాగ్యనగరంలో మెట్రో, ఆర్టీసీ సేవలకు కామన్ పాస్ అందుబాటులోకి వచ్చింది. (శు క్రవారం) ప్రజాభవన్‌లో మెట్రో - ఆర్టీసీ కామన్ పాస్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం, వివేక్, అజారుద్దీన్ పాల్గొన్నారు. సీఎంతో కలిపి 15 మంది మంత్రులకు డబ్బులు ఇచ్చి మరీ వన్ డే ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్‌ను డిప్యూటీ సీఎం కొనుగోలు చేశారు. రేపు(శనివారం) ఉదయం 10 గంటలకు బేగంపేట నుంచి ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్ ద్వారా మెట్రోలో భట్టి విక్రమార్క, మంత్రులు ప్రయాణం చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడు తూ.. హైదరాబాద్‌లో వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నా మని తెలిపారు. హైదరాబాద్‌ను ప్రపంచలోనే తలమానికంగా ఉండేలా తీర్చి దిద్దుతున్నామని అన్నారు. భాగ్యనగరం దేశానికి దశదిశలా మారేలా చేసు ్తన్నామని చెప్పారు.మోస్ట్ లివబుల్‌సిటీగా హైదరాబాద్..హైదరాబాద్ మహా నగరంలో ప్రస్తుతం రూ.52,000 కోట్ల పనులు జరుగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఫేజ్ -2 లో రూ.38,000 కోట్ల మెట్రో పనులు చేపడుతున్నామని చెప్పారు. రీజనల్ రింగ్ రోడ్ 366 కి.మి లతో. రూ.30, 627 అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. 21 రేడియల్ రోడ్లను అందుబాటులోకి తీసుకొస్తున్నామని అన్నారు. మూసి పునర్నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. 30వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మోస్ట్ లివబుల్ సిటీగా హైదారాబాద్‌ను తీర్చిదిద్దుతున్నామన్నారు. హైదారాబాద్‌లో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులనే తిప్పాలని చూస్తున్నామని, ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్‌ను తీసుకొచ్చామని చెప్పారు. హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నామని

అమెరికా కావాలనే ఒంటరి శక్తిగా మారింది



అమెరికా: ప్రస్తుత ప్రపంచ భౌగోళిక రాజకీ యాల్లో వేగంగా మారుతున్న సమీకరణాలపై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అమెరికా మారుతున్న తీరు, చైనా ఎదుగుదలే అంతర్జాతీయ స్థితిగతులను ప్రభావితం చేస్తున్న రెండు ప్రధాన అంశాలు అని స్పష్టం చేశారు. ఈ మేరకు మ్యూనిచ్ లీడర్స్ మీటింగ్‌లో విదేశాంగ మంత్రి విశ్లేషించారు. ప్రస్తుత అంతర్జాతీయ వ్యవస్థలో స్పష్టంగా కనిపిస్తున్న మొదటి మార్పు అమెరికా తన స్థానాన్ని, వ్యూహాన్ని మార్చుకోవడమే. ఆ దేశం ఇటీవల తీసుకుంటున్న నిర్ణయాల వల్ల అది స్వచ్ఛందంగా, కావాలనే ఒక ఒంటరి శక్తిగా మారుతోందని వ్యాఖ్యానించారు.

వెయ్యిరోజులు దాటినా 6 గ్యారెంటీల అమల్లో రేవంత్

సర్కార్ విఫలం



సిద్దిపేట జిల్లా, అక్టోబరు 4 :
కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీలకు ప్రతి ఏడాది రూ.4 వేల కోట్ల బడ్జెట్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీలకు రూ.1,800 కోట్ల వరకు ఖర్చు చేశామని తెలిపారు. తెలంగాణ తురక కాశ సంక్షేమానికి చేయూత కార్యక్రమం లో భాగంగా గజ్వేల్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా 90 మంది కాశ కార్మికులకు స్టోన్ కటింగ్ మిషన్లను హరీశ్‌రావు (ఆదివారం) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో మైనా రిటీల సంక్షేమానికి కేటాయింపులు, ఖ ర్చు తగ్గాయని చెప్పుకొచ్చారు.మైనారిటీ గురుకులాల నిర్వహణ గాడితప్పిందని.. విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని హరీశ్‌రా వు అన్నారు. విదేశీ విద్య కోసం మైనారి టీ విద్యార్థులకు అందుతున్న స్కాలర్ షిప్‌లు సకాలంలో ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. మైనారిటీ కార్పొరేషన్ ఉద్యోగులకు నెలలుగా జీతాలు అందడం లేదని చెప్పారు. ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు ఏడాది గా జీతాలు ఇవ్వడం లేదన్నారు. మల్లన్న సాగర్‌ను కేసీఆర్ అద్భుతంగా నిర్మించారని తెలి పారు. కేసీఆర్ పాలనలో గజ్వేల్ రూపురేఖలు మారిపోయాయని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌తో గజ్వేల్‌కు సాగునీరు అందించే ప్రయత్నం చేశామని వెల్లడించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు ఎత్తితే మల్లన్నసాగర్‌కు నీరు వస్తుందని వివరించారు. కన్నెపల్లి నుంచి కపోవడంతో నీరందడం లేదని చెప్పుకొచ్చారు.

పెద్దమ్మతల్లి ఆలయ రెండో అంతస్తు
నిర్మాణ పనులు ప్రారంభం

చేగుంట అక్టోబర్ 4 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం రాంపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయానికి సంబంధించి రెండో అంతస్తు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చేగుంట మండల ఉప సర్పంచ్, ప్రజా నాయకుడు మహమ్మద్ రఫీ ముఖ్య అతిథిగా పాల్గొని మిల్లర్‌కు కొబ్బరి కాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పెద్ద భాస్కర్, ఉపాధ్యక్షుడు డిస్క్ స్వామి, మాజీ సర్పంచ్ చిన్న భాస్కర్, కోశాధికారి ప్రశాంత్, డైరెక్టర్ శ్రీనివాస్తో పాటు



సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ పనులు త్వరగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరిపై పెద్దమ్మతల్లి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.

రెడ్డిపల్లి హైస్కూల్‌కు బోరు ఏర్పాటు విద్యార్థుల నీటి సమస్యకు
పరిష్కారం చూపిన ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ



చేగుంట అక్టోబర్ 4 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలంలోని రెడ్డిపల్లి గ్రామ హైస్కూల్‌లో నెలకొన్న నీటి సమస్యకు పరిష్కారం లభించింది. పాఠశాలలో తాగునీటి తో పాటు ఇతర అవసరాలకు నీటి సౌకర్యం లేక విద్యార్థులు,ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న చేగుంట మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, మహ్మద్ రఫీ స్పందించారు. తన సొంత నిధులతో పాఠశాల ఆవరణలో బోరు వేయించి నీటి సౌకర్యాన్ని కల్పించారు.నీటి సమస్య పరిష్కారం కావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వెంటనే స్పందించిన మహ్మద్ రఫీకి పాఠశాల సిబ్బంది.

గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింలు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రజలకు, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం ఎప్పుడు అందిస్తానని మహ్మద్ రఫీ తెలిపారు.

పెద్ద శివనూరులో విషాదం
విద్యుత్ వైరు తెగి రైతు మృతి

చేగుంట అక్టోబర్ 4 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం పెద్ద శివనూరు గ్రామంలో ఆదివారం విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు అన్నం యాదగిరి (50) పొలంలో పశువుల కోసం గడ్డి కోస్తుండగా, పొలం మీదుగా వెళ్తున్న విద్యుత్ వైరు తెగి ఆయనపై పడింది. ఈ ప్రమాదంలో యాదగిరి అక్కడికక్కడే మృతి చెందారు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మృతుని



కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవా లని గ్రామస్తులు కోరుతున్నారు.

పీహెచ్‌సీలో బీజేపీ 'స్వచ్ఛ' సమరం



- 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా ఆరోగ్య కేంద్రంలో శ్రమదానం
- ఆరోగ్యకరమైన రామచంద్రపురం నిర్మాణమే ధ్యేయం: డివిజన్ అధ్యక్షుడు ఎన్. నర్సింగ్ గౌడ్

రామచంద్రపురం, అక్టోబర్ 04:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

బీజేపీ అధిష్ఠానం పిలుపు మేరకు చేపట్టిన 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రపురం 268వ డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఆదివారం విస్తృత స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు. రామ చంద్రపురం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎన్. నర్సింగ్ గౌడ్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రమ దానం చేపట్టారు.ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి పరిసరాలను పూర్తిగా శుభ్రపరిచారు. రోగులకు, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రాంగణమంతా బ్లీచింగ్ పౌడర్ చల్లించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఎన్. నర్సింగ్ గౌడ్ మాట్లాడుతూ: "ప్రజలకు ప్రాణవాయువు లాంటి అత్యవసర వైద్య సేవలు అందించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలు ఎల్లప్పుడూ



పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండాలి. రోగాలు నయం కావాల్సిన వైద్యశాల ప్రాంగణమే అపరిశుభ్రంగా ఉంటే కొత్త వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. అందుకే 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా ప్రథమ ప్రాధాన్యతగా స్థానిక పీహెచ్‌సీని ఎంచుకుని ఈ శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టాం.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి పౌరుడి నైతిక బాధ్యత. ముఖ్యంగా వర్షాకాలం ముగిసిన తర్వాత డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ప్లాస్టిక్ వాడకాన్ని వీడి, స్వచ్ఛమైన-ఆరోగ్యకరమైన రామచంద్రపురం నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమం, సమాజ సేవ కోసం బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుంది" అని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేసిన ప్రతి ఒక్కరికీ నర్సింగ్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ బిజెపి నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అట్టహాసంగా జడ్పీ క్రీడా మైదానంలో
సహారా యూత్ ఘన విజయం



పాపన్నపేట,అక్టోబర్,4, మెదక్ టుడే న్యూస్:

పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన క్రికెట్ పోటీలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ఈ క్రికెట్ పోటీల్లో పాపన్నపేటకు చెందిన 7 జట్లు పాల్గొనగా సహారా యూత్ విజేతగా నిలిచి మొదటి బహుమతి గెలుపొందింది. రెండవ బహుమతి హనుమాన్ యూత్ కైవసం చేసుకుంది.

రెండు రోజుల పాటు జరిగిన యువజన క్రికెట్ పోటీలు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. ఇందులో విజేత లుగా నిలిచిన వారికీ విజయదశమి ఉత్సవాల ముగింపు సందర్భంగా దుర్గామాత నిమజ్జనం రోజున శ్రీ సాయి ట్రేడర్స్ తరఫున ధ్రాత్రిక సురేష్ బహుమతులు అందజేస్తారని నిర్వా హకులు వివరించారు.

వైద్య చిత్ర విశ్లేషణపై
పరిశోధనకు పీహెచ్.డీ.

పటాన్‌చెరు, అక్టోబర్ 04:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి కందుల రేవతి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'వైద్య చిత్రాల పునరుద్ధరణ, వర్గీకరణ కోసం నూతన అల్గారిథమ్ ల అభివృద్ధి, పనితీరు మూల్యాంకనం' చేసి, ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. విజయ్ కుమార్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడిం చారు.కంప్యూటర్-ఎయిడెడ్ డయాగ్నోసిస్ వ్యవస్థలను బలోపేతం చేయడానికి, డీప్ లెర్నింగ్, ఫీచర్ ఆప్టిమైజేషన్, న్యూరల్ నెట్ వర్కులు, ఇమేజ్ సెగ్మెంటేషన్ ను ఏకీకృతం చేస్తూ, వైద్య చిత్రాల పునరుద్ధరణ, వర్గీకరణ కోసం అధునాతన అల్గారిథమ్ లను అభివృద్ధి చేయడంపై ఆమె పరిశోధన దృష్టి సారించినట్టు వివరించారు. ప్రతిపాదిత పద్ధతులు 97.29 శాతం వరకు వర్గీకరణ కచ్చితత్వాన్ని సాధించాయన్నారు. ఇది మూల్యాంకనం చేసిన బేస్ లైన్ విధానాల కంటే గణనీయమైన మెరుగుదలను ప్రదర్శించినట్టు తెలియజేశారు.డాక్టర్ రేవతి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించి, ఆమె తన విద్య, పరిశోధన వృత్తిలో నిరంతర విజయం సాధించాలని వారు ఆకాంక్షించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉప్పల్ భగాయత్‌లో అక్రమ షెడ్ల జోరు

- ఒక్కో షెడ్డుకు ఒక్కో రేటు.. స్థానికుల్లో తీవ్ర ఆరోపణలు
- ఉప్పల్ సర్కిల్ అధికారుల కనుసైగల్లోనే నిర్మాణాలా.?
- నోటీసులు లేవు.. కూల్చివేతలు లేవు.. అంతా సెటిల్మెంట్లేనని విమర్శలు
- పత్రికల్లో కథనాలు వచ్చినా స్పందించని డిప్యూటీ, జోనల్ కమిషనర్లు







ఉప్పల్,అక్టోబర్,4,మెదక్ టుడే న్యూస్:

ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో అక్రమ షెడ్ల నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలు, మున్సిపల్ అనుమతులు, టౌన్ ప్లానింగ్ నియంత్రణలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో మాత్రం అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ భగాయత్‌లో సాగుతున్న ఈ నిర్మాణాల వెనుక అసలు కథ ఏమిటి. అధికారుల పర్యవేక్షణ ఎక్కడ. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం ఎందుకు మౌనం వహిస్తోంది.? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

ఒక్కో షెడ్డుకు ఒక్కో రేటు.?

భగాయత్ ప్రాంతంలో షెడ్ల నిర్మాణాలకు సంబంధించి ఒక్కో షెడ్డుకు ఒక్కో రేటు నడుస్తోందంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక ఆధారాలు వెలుగులోకి రావాల్సి ఉంది. అసలు అనుమతులు లేకుండా నిర్మాణాలు ఎలా కొనసాగుతున్నాయి. నిర్మాణాలు ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యే వరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఏం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారా. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందుతున్నా చర్యలు ఎందుకు కనిపించడం లేదు. అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆరోపణలు నిజమైతే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అధికారుల కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలా.?

ఉప్పల్ సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణలోనే అక్రమ షెడ్ల నిర్మాణాలు సాగుతున్నాయనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై అధికారులు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతుంటే వాటిని ప్రారంభ దశలోనే ఎందుకు అడ్డుకోవడం లేదు.? నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన షెడ్లకు నోటీసులు జారీ చేశారా. ఉల్లంఘనలు నిర్ధారణ అయితే కూల్చివేత చర్యలు ఎందుకు చేపట్టడం లేదు అన్నది కీలకంగా మారింది.

నోటీసులు లేవు.. కూల్చివేతలు లేవు

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు పరిశీలన నిర్వహించి, ఉల్లంఘనలు నిర్ధారణ అయితే చట్ట ప్రకారం నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయవలసిన బాధ్యత అధికారులపై ఉంటుంది. కానీ భగాయత్‌లో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు. నోటీసులు ఇచ్చిన దాఖలాలు కనిపించడం లేదని, అసలు కూల్చివేతలు చేపట్టడం లేదని, సెటిల్మెంట్లకే ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు విజిలెన్స్ విచారణ చేపట్టాలి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన ఎం ఎం సి ఆరోపణలకు కేంద్రంగా మారితే ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందన్న ప్రశ్న ఎదురవుతోంది.

పత్రికల్లో కథనాలొచ్చినా స్పందన కరువేనా.?

ఉప్పల్ భగాయత్‌లో అక్రమ షెడ్ల వ్యవహారంపై పత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ స్థాయిలో స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు వాటిని పరిశీలించి వాస్తవాలు నిర్ధారించడం, అధికారుల నుంచి నివేదికలు కోరడం, తప్పిదాలు నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకోవడం ఉన్నతాధికారుల బాధ్యత. అయిన అక్రమ షెడ్లు, అక్రమ నిర్మాణాలు కొనసాగుతోందనే ఆరోపణలు రావడం వెనుక డిప్యూటీ, జోనల్ కమిషనర్ల పరిపాలనా పర్యవేక్షణపై అనుమానాలకు తావిస్తోంది.

ప్రభుత్వ ఆదాయానికి గండి.. బాధ్యత ఎవరిది.?

అనుమతులు లేకుండా షెడ్లు నిర్మించి వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తుంటే, వర్తించే నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి రావాల్సిన అనుమతి రుసుములు, ఇతర చట్టబద్ధ చెల్లింపులపై ప్రభావం పడే అవకాశం ఉంది. భగాయత్ ప్రాంతంలో ఇలాంటి నిర్మాణాలు పెద్ద ఎత్తున ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో వాటి సంఖ్య, విస్తీర్ణం, అనుమతుల స్థితి, ప్రభుత్వ ఆదాయానికి జరిగిన నష్టం ఎంతన్న అంశాలపై సమగ్ర లెక్కలు తేల్చాల్సిన అవసరం ఉంది. కోట్ల రూపాయల మేర నష్టం జరిగిందనే వాదనలకూ అధికారిక విచారణ ద్వారా స్పష్టత రావాలి.

ఉన్నతాధికారులు ఇప్పటికైనా మేల్కొంటారా.?

ఉప్పల్ భగాయత్‌లోని షెడ్ల నిర్మాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అనుమతులు ఉన్నాయా లేదా అన్నది నిర్ధారించాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలకు సహకరించినట్లు తేలితే చైన్ మెన్, సెక్షన్ ఆఫీసర్, ఏసిపి, జోనల్ సిపి లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే విజిలెన్స్ విచారణ చేపట్టి ఆరోపణల వెనుక వాస్తవాలను వెలికితీయాలని కోరుతున్నారు.మున్సిపల్ నిబంధనలు సామాన్యులకు ఒకలా, రాజకీయ, ఆర్థిక పలుకుబడి ఉన్నవారికి మరోలా అమలవుతున్నాయనే భావన ప్రజల్లో కలగకుండా చూడాల్సిన బాధ్యత ఎంఎంసి, జోనల్ కమిషనర్లదే.

భగాయత్‌లో అక్రమ షెడ్ల వ్యవహారంపై ఉప్పల్ సర్కిల్ అధికారులు, డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ ఎలా ంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేస్తారా. లేక ఆరోపణలకే పరిమితమవుతారా. అన్నది ఇప్పుడు ప్రజల ముందున్న పెద్ద సమస్య.

నందిగామ 'నల్లకుంట'కు విముక్తి

- కబ్జాపై కదిలిన అధికార యంత్రాంగ
- సర్వసభ్య సమావేశంలో నిలదీసిన గ్రామస్థులు, సర్పంచ్
- పోలీసు బందోబస్తు నడుమ కట్ట పునర్నిర్మాణ పనులు షురూ

పటాన్‌చెరు, అక్టోబర్ 04:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి





సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండల పరిధిలోని నందిగామ గ్రామంలో మూడేళ్లుగా ఆక్రమణల చెరలో చిక్కుకున్న 'నల్లకుంట'కు ఎట్టకేలకు విముక్తి లభించింది. సర్వే నంబర్ 78 పరిధిలో సుమారు 12 ఎకరాల 16 గుంటల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ కుంట కట్టను కొందరు అక్రమార్కులు ధ్వంసం చేసి, కుంట భూమిని ఆక్రమించుకుని వరి పంటలు సాగు చేసుకుంటున్నారని స్థానిక రైతులు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చారు.

అధికారుల నిర్లక్ష్యంపై తిరుగుబాటు:

మూడేళ్లుగా కుంట అన్యాక్రాంతమవుతోందని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో గ్రామస్థుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన పటాన్‌చెరు మండల సర్వసభ్య సమావేశానికి గ్రామస్థులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్థానిక సర్పంచ్ విక్రమ్ గౌడ్ నేతృత్వంలో గ్రామస్థులు సమావేశంలో అధికారులను నేరుగా నిలదీసి, సమస్య తీవ్రతను కళ్లకు కట్టారు. దీంతో సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు.పోలీస్ బందోబస్తుతో పనులు ప్రారంభం:గ్రామస్థుల ఆందోళనతో కదిలిన రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు బీడీఎల్ భానూర్ పోలీసుల బందోబస్తు నడుమ నల్లకుంట వద్దకు చేరుకున్నారు. జేసీబీల సహాయంతో ఆక్రమణలకు గురైన ప్రాంతాన్ని పరిశీలించి, ధ్వంసమైన కుంట కట్టను యుద్ధప్రాతిపదికన పునర్నిర్మించే పనులు చేపట్టారు. ఎన్నో ఏళ్ల పోరాటం ఫలించి కట్ట పునరుద్ధరణ పనులు ప్రారంభం కావడంతో గ్రామ రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నల్లకుంటతో పాటు పరిసర చెరువుల భూములు మళ్లీ ఆక్రమణలకు గురికాకుండా అధికారులు పటిష్ట నిఘా, పర్యవేక్షణ కొనసాగించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పటాన్‌చెరులో 18న సద్దుల బతుకమ్మ
20న దసరా వేడుకలు

- పుర ప్రముఖుల సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయం
- వేడుకలకు విస్తృత ఏర్పాట్లు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 04:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగను అక్టోబర్ 18 (ఆదివారం), దసరా వేడుకలను అక్టోబర్ 20 (మంగళవారం) ఘనంగా నిర్వహించాలని స్థానిక ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు నిర్ణయించారు. ఆదివారం ఉదయం పట్టణంలోని శ్రీ కోదండ సీతారామస్వామి దేవాలయంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశానికి స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పండుగల నిర్వహణ కార్యాచరణను ఖరారు చేశారు:

అక్టోబర్ 18 (ఆదివారం): పట్టణంలోని సాకి చెరువు కట్టపై సాయంత్రం వేళ మహిళల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు



వైభవంగా జరుగుతాయి. అక్టోబర్ 20 (మంగళవారం): సాయంత్రం 5:00 గంటలకు స్థానిక జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట ధ్వజారోహణం, అనంతరం కొత్త మార్కెట్ ప్రాంగణంలో సాంప్రదాయబద్ధంగా జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

మహిషాసుర దహనం: అదే రోజు రాత్రి 7:00 గంటలకు మైత్రి మైదానంలో మహిషాసుర దహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ, ప్రజలందరూ ఎలాంటి విభేదాలు లేకుండా, ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల మధ్య పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం తరఫున అన్ని మౌలిక ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీ మాణిక్యం, పురోహితులు నరసింహ చారి, పట్టణ ప్రముఖులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే కాలనీల
సమగ్ర అభివృద్ధి శశిధర్ రెడ్డి



- మర్యాదపూర్వకంగా కలిసిన దివ్యశ్రీ నగర్ కాలనీ నూతన కార్యవర్గం

అమీన్‌పూర్, అక్టోబర్ 04:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని దివ్యశ్రీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు ఆదివారం అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యులకు, కార్యవర్గ సభ్యులకు శశిధర్ రెడ్డి శాలువా కప్పి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... కాలనీ వాసుల సంక్షేమం, కాలనీ సమగ్ర అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మౌలిక వసతుల కల్పన, కాలనీలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో తన వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.

కాలనీవాసులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీటి సమస్యలతో పాటు కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.


ఈ కార్యక్రమంలో దివ్యశ్రీ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్ వేచా, ఉపాధ్యక్షులు సుమన్ మహదేవ, కోశాధికారి రాజశేఖర్ బుస, సంయుక్త కార్యదర్శి ఉదయ్ కట్టాలతో పాటు ఎగ్జిక్యూటివ్ సభ్యులు ప్రకాశ్ రావు, సంతోష్, రవీందర్, వెంకట ప్రసాద్, సుమన్ బి, సుకేష్ బి, రాజా రమేష్, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలను నిర్వహించడం ద్వారా గుండె జబ్బులను
ముందుగానే తెలుసుకోవచ్చా అధ్యయనాల్లో ఏం తేలింది

కంటి పరీక్ష అంటే కేవలం చూపు సమస్యలు, కంటి ఒత్తిడి లేదా ఇతర కంటి వ్యాధులను గుర్తించడమే కాదు. మన శరీరంలోని రక్త నాళాలను కోత లేకుండా, ఎలాంటి రంగు ద్రావణం ఇంజెక్షన్ అవసరం లేకుండా, నేరుగా పరిశీలించగలిగే ఏకైక ప్రదేశం కంటి వెనుక భాగంలోని రెటీనా. రెటీనా మెదడుకు ఒక విస్తరణగా ఉండడంతోపాటు, అందులోని చిన్న రక్తనాళాలు శరీరంలోని సూక్ష్మ రక్తనాళాల పరిస్థితిని ప్రతిబింబిస్తాయి. అందువల్ల సాధారణ కంటి పరీక్షల్లో కనిపించే కొన్ని మార్పులు భవిష్యత్తులో గుండె సంబంధిత సమస్యలకు ముందస్తు సంకేతాలుగా ఉపయోగపడే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అధిక రక్తపోటు, వాపు లేదా అధిక కొలెస్ట్రాల్ వంటి సమస్యలు రక్తనాళాల గోడలను దెబ్బతీసినప్పుడు, ఆ ప్రభావం కంటి వెనుక భాగంలోని రెటీనాలో కూడా కనిపించే అవకాశం ఉంటుంది.

పరీక్షల్లో తెలుస్తుందా..

రెటీనా స్కాన్‌లో రక్తనాళాలు సన్నబడడం, ధమనులు గట్టిపడటం, ధమనులు-సిరలు కలిసే ప్రాంతాల్లో మార్పులు, చిన్న రక్తస్రావాలు వంటి లక్షణాలను గుర్తించవచ్చు. అధిక రక్తపోటు కారణంగా రెటీనా ధమనుల గోడలు మందంగా మారి రక్తప్రసరణకు అందుబాటులో ఉండే స్థలం తగ్గుతుంది.





అలాగే గట్టిపడిన ధమనులు వాటి కిందుగా వెళ్లే సిరలపై ఒత్తిడి కలిగించడం వల్ల ప్రత్యేకమైన మార్పులు కనిపిస్తాయి. రక్తనాళాల అంతర్గత పొర దెబ్బతినడం వల్ల చిన్న లీకేజీలు లేదా సూక్ష్మ రక్తస్రావాలు కూడా కనిపించే వీలు ఉంది. అరుదైన సందర్భాల్లో పసుపు రంగులో కనిపించే కొలెస్ట్రాల్ ముక్కలు రెటీనాలో గుర్తించబడతాయి. ఇవి కనిపిస్తే గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉంటుంది.

ఈ అంశాలు కూడా కీలకమే..

సాధారణంగా గుండెపోటు ప్రమాదాన్ని అంచనా వేయడానికి వయస్సు, ధూమపానం, కొలెస్ట్రాల్, రక్తపోటు వంటి అంశాల ఆధారంగా ప్రమాద అంచనా పద్ధతులను వైద్యులు ఉపయోగిస్తారు. అయితే కొన్ని సందర్భాల్లో ఈ అంచనాల్లో మధ్యస్థ ప్రమాదంలో ఉన్న వ్యక్తుల్లో భవిష్యత్తులో అకస్మాత్తుగా గుండె సంబంధిత సమస్యలు వస్తాయి. ఈ నేపథ్యంలో రెటీనా చిత్రాలను విశ్లేషించే కృత్రిమ మేధ ఆధారిత పద్ధతులు రక్తనాళాల వెడల్పు, మెలికలు, శాఖలుగా విడిపోయే విధానం వంటి అంశాలను పరిశీలించి రక్తనాళాల వయస్సును అంచనా వేయడానికి ఉపయోగపడుతున్నాయి. యూకే బయోబ్యాంక్ ఆధారంగా నిర్వహించిన పరిశోధనల్లో రెటీనా రక్తనాళాల ఆధారిత అంచనాలు గుండెపోటు, పక్షవాతం ప్రమాదాన్ని సంప్రదాయ ప్రమాద అంచనా పద్ధతులకు సమానంగా అంచనా వేయగలవని తేలింది. అయితే కొన్ని పరిశోధనల్లో ఇప్పటికే ఉన్న ప్రమాద అంచనాకు రెటీనా సమాచారాన్ని జోడించడం వల్ల అదనపు ప్రయోజనం పెద్దగా కనిపించలేదు. కాబట్టి దీనిని ప్రస్తుత గుండె పరీక్షలకు ప్రత్యామ్నాయంగా కాకుండా, అదనపు సమాచారాన్ని అందించే సాధనంగా చూడాలి.

ఇతర సమస్యలు ఉన్నా..

కంటి వైద్యుడు రెటీనా రక్తనాళాల్లో అధిక రక్తపోటుకు సంబంధించిన మార్పులు లేదా సూక్ష్మ రక్తనాళాలు సన్నబడడాన్ని గుర్తిస్తే, దాన్ని కేవలం కంటి సమస్యగా తీసుకోకూడదు. ముఖ్యంగా అధిక రక్తపోటు, మధుమేహం లేదా కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉన్నవారు వైద్యుడిని సంప్రదించి అవసరమైన గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవడం మంచిది. సాధారణ కంటి పరీక్ష ద్వారా గుండె జబ్బును నేరుగా నిర్ధారించలేకపోయినా, శరీరంలోని రక్తనాళాల ఆరోగ్యంపై ముఖ్యమైన సంకేతాలు లభించే అవకాశం ఉంది. అందువల్ల కంటి పరీక్షలు భవిష్యత్తులో దాగి ఉన్న గుండె సంబంధిత ప్రమాదాలను గుర్తించడంలో సహాయక సాధనంగా మారే అవకాశం ఉంటుంది.

ఉదయం అల్పాహారంగా ఇవి తింటే
కడుపు ఉబ్బరానికి చెక్



ఉదయం అల్పాహారంగా ఇవి తింటే కడుపు ఉబ్బు రోజులో తొలి భోజనం అల్పాహారం. అయితే ఉదయం పూట ప్లేట్‌లో తీసుకునే ఆహారం ప్రభావం గంటల తరబడి జీర్ణాశయంపై ఉంటుంది. జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పట్టే కొన్ని సాధారణ అల్పాహార పదార్థాలు కడుపు ఉబ్బరానికి కారణమవుతాయి. తేలికగా ఉండే ఆహారాన్ని ఉదయం తీసుకోవడం ద్వారా కడుపుపై భారం తగ్గించుకోవచ్చు. జీర్ణవ్యవస్థ నివుణుడు సౌరభ్ సేథి ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో కడుపు ఉబ్బరాన్ని నివారించేందుకు సహాయపడే ఏడు రకాల అల్పాహారాలను సూచించారు.

కడుపు ఉబ్బరాన్ని నివారించేందుకు చియా గింజలు, బ్లూబెర్రీలతో తయారు చేసిన ఓవర్‌నైట్ ఓట్స్ ఒక మంచి ఎంపిక. ఓట్స్, చియా గింజల్లో పీచు పదార్థం సమృద్ధిగా ఉంటుంది. బ్లూబెర్రీలను తక్కువ మోతాదులో తీసుకుంటే సాధారణంగా సులభంగా జీర్ణమవుతాయి. మరో ఎంపికగా గుడ్లతోపాటు సవర్‌డో బ్రెడ్‌ను తీసుకోవచ్చని సూచించారు. గుడ్లలో జీర్ణ సమస్యలకు కారణమయ్యే పులియబెట్టగలిగే కార్బోహైడ్రేట్లు దాదాపుగా ఉండవు. సాంప్రదాయ పద్ధతిలో తయారయ్యే సవర్‌డో బ్రెడ్ కూడా కొన్ని ఇతర రకాల బ్రెడ్‌లతో పోలిస్తే సులభంగా జీర్ణమయ్యే అవకాశం ఉంది.

తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం..

ఉదయం అల్పాహారంగా సాదా దోసెను కూడా తీసుకోవచ్చని సౌరభ్ సేథి సూచించారు. పులియబెట్టిన బియ్యం, పప్పు పిండితో తయారయ్యే సాదా దోసె సాపేక్షంగా సులభంగా జీర్ణమయ్యే అల్పాహారంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దోసెలో వేసే పూరణను సాదాగా ఉంచడంతో పాటు, పక్కన సాంబార్‌ను తీసుకోవచ్చని తెలిపారు. లాక్టోస్ లేని గ్రీక్ యోగర్ట్‌తో స్ట్రాబెర్రీలను కలిపి తీసుకోవడం కూడా మరో మంచి ఎంపిక. ఈ కలయిక ద్వారా ప్రోటీన్, ఇతర పోషకాలు లభిస్తాయి. ఇందులో లాక్టోస్ ఉండదు.

లాక్టోస్‌ను సరిగ్గా జీర్ణించుకోలేని వారికి అది కడుపు ఉబ్బరానికి కారణమయ్యే అవకాశం ఉంటుంది. కివీతో చియా పుడ్డింగ్‌ను కూడా అల్పాహారంగా తీసుకోవచ్చని సూచించారు. కివీ పండ్లు పేగుల కదలికలను క్రమబద్ధం చేయడంలో సహాయపడతాయి. నానబెట్టిన చియా గింజల్లో కరిగే పీచు పదార్థం ఉంటుంది. అలాగే అరటిపండు, వాల్‌నట్స్‌తో ఓట్‌మీల్‌ను తీసుకోవచ్చని సూచించారు. ఈ కలయిక ద్వారా పీచు పదార్థంతోపాటు ఆరోగ్యకరమైన కొవ్వులు లభిస్తాయి.

పాలకూర, కోడిగుడ్లు..

పాలకూర, గుడ్లతో తయారు చేసిన ఆమ్లెట్ కూడా సులభమైన అల్పాహార ఎంపికగా ఉంటుంది. ఇందులో ప్రోటీన్ అధికంగా ఉండడంతో పాటు, జీర్ణ సమస్యలకు కారణమయ్యే పులియబెట్టగలిగే కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఉల్లిపాయలు లేదా వెల్లుల్లి తిన్న తర్వాత కడుపు ఉబ్బరం మరింత పెరుగుతుందని ఎవరైనా గమనిస్తే, ఆమ్లెట్‌లో వాటిని ఉపయోగించకుండా ఉండవచ్చని సూచించారు.రానికి చెక్.

భోజనం చేశాక తరచూ ఛాతిలో నొప్పి
లేదా మంట వస్తున్నాయా అయితే జాగ్రత్త



భారీగా భోజనం చేసిన తర్వాత ఛాతిలో నొప్పి, మంట లేదా అసౌకర్యం కలిగితే చాలా మంది దాన్ని సాధారణంగా గ్యాస్, ఎసిడిటీ లేదా అజీర్తిగా భావిస్తారు. అయితే ప్రతి సందర్భంలోనూ ఇది కేవలం జీర్ణ సమస్యే అని నిర్ధారించలేం. కొన్ని సందర్భాల్లో ఛాతి నొప్పి గుండెపోటుకు తొలి సంకేతంగా కూడా ఉండే అవకాశం ఉంది. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనిలో అడ్డంకి ఏర్పడడం వల్ల గుండె కండరాలకు ఆక్సిజన్ అందక గుండెపోటు సంభవిస్తుంది. మరోవైపు, జీరాశయంలోని ఆమ్లం అన్నవాహికలోకి పైకి రావడం వల్ల గుండెల్లో మంట, ఛాతి అసౌకర్యం వంటి సమస్యలు వస్తాయి. రెండు సమస్యలు ఛాతి ప్రాంతంలోనే అనిపించడం వల్ల వాటిని గుర్తించడం కొన్నిసార్లు కష్టంగా ఉంటుంది.

సమస్య ఎలా ఉంటుంది..

సాధారణంగా గుండెల్లో మంట వచ్చినప్పుడు రొమ్ము ఎముక వెనుక భాగంలో మంటగా అనిపించి, అది గొంతు వరకు వ్యాపిస్తుంది. నోటిలో పుల్లని లేదా చేదు రుచి రావడం, ఆహారం పైకి రావడం, త్రేన్పులు, కడుపు నిండినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా ఎక్కువగా భోజనం చేసిన తర్వాత లేదా భోజనం చేసిన వెంటనే పడుకున్నప్పుడు ఈ సమస్య ఎక్కువ అవుతుంది. అయితే అన్నవాహికలో ఆమ్లం పైకి రావడం వల్ల ప్రతిసారీ మంటగానే అనిపించదు. అందుకే ఛాతిలో అసౌకర్యాన్ని కేవలం ఎసిడిటీగా భావించి పదేపదే మందులు వేసుకోవడం కంటే, సమస్య తరచూ వస్తుంటే వైద్యుల సలహా తీసుకోవడం అవసరం.

ఇలా నొప్పి వస్తే..

గుండెకు సంబంధించిన ఛాతి నొప్పి సాధారణంగా ఛాతి మధ్యలో ఒత్తిడి, బిగుతు, బరువుగా లేదా నొక్కుతున్నట్లుగా అనిపిస్తుంది. కొద్దిసేపు ఉండి తగ్గిపోయి మళ్లీ వస్తుంది లేదా క్రమంగా తీవ్రత పెరుగుతుంది. ఈ నొప్పి చేతులు, వీపు, మెడ, దవడ, భుజాలు లేదా పొత్తికడుపు పైభాగానికి వ్యాపించే అవకాశం ఉంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చల్లని చెమటలు, వికారం, వాంతులు, తల తిరగడం, అసాధారణ అలసట లేదా గుండె వేగంగా లేదా అసమానంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా మహిళల్లో ఛాతి నొప్పికి బదులుగా అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వికారం లేదా వీపు, భుజం, దవడ ప్రాంతాల్లో అసౌకర్యం కనిపించే అవకాశం ఉంది.కారణాలు ఏమిటి..

ధూమపానం, అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం, గతంలో గుండె సంబంధిత సమస్యలు లేదా కుటుంబంలో చిన్న వయసులోనే గుండె జబ్బులు వచ్చిన చరిత్ర ఉన్నవారు ఛాతి నొప్పిని మరింత తీవ్రంగా పరిగణించాలి. అయితే ఎలాంటి ప్రమాద కారకాలు లేని వారిలోనూ గుండె సంబంధిత సమస్యను పూర్తిగా తోసిపుచ్చలేం. తొలిసారి వచ్చిన ఛాతి నొప్పి, కారణం తెలియని నొప్పి, కొన్ని నిమిషాల పాటు కొనసాగడం లేదా తగ్గి మళ్లీ రావడం, చేతి, దవడ, వీపు లేదా పొత్తికడుపుకు వ్యాపించడం వంటి లక్షణాలు కనిపిస్తే అత్యవసర వైద్య సహాయం తీసుకోవాలి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చల్లని చెమటలు, వికారం, తల తిరగడం లేదా బలహీనత తోపాటు ఛాతి అసౌకర్యం ఉంటే ఆలస్యం చేయకూడదు.

ఆసుపత్రిలో సాధారణంగా ఎలక్ట్రోకార్డియోగ్రామ్ (ఈసీజీ), గుండె కండరాలకు నష్టం జరిగిందో లేదో తెలుసుకునేందుకు ట్రోపోనిన్ వంటి పరీక్షలు నిర్వహిస్తారు.

గుండెపోటు అయితే రక్తప్రసరణను వీలైనంత త్వరగా పునరుద్ధరించడం కీలకం కాబట్టి చికిత్సలో ఆలస్యం ప్రమాదకరంగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.


పల్నాడు జిల్లాలో ఆర్టీసీ బస్సు డ్రైవర్, కండక్టర్‌పై దాడి



అమరావతి : ఆర్టీసీ బస్సు డ్రైవర్, కండక్టర్‌పై దాడికి పాల్పడిన సంఘటన ఏపీలోని పల్నాడు జిల్లా గురజాలలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే..మాచర్ల వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓ మహిళ మాడుగుల అడ్డరోడ్డు వద్ద ఆపాలని కోరింది. అయితే బస్సు డ్రైవర్ అక్కడ కాకుండా ముందుకెళ్లి బస్సు ఆపాడు.సదరు డ్రైవర్, కండక్టర్ డ్యూటీ మారగా బస్సు తిరుగు ప్రయాణంలో మహిళ, ఆమె కుటుంబ సభ్యులు బైక్‌లతో బస్సును అడ్డు కున్నారు. డ్రైవర్, కండక్టర్‌పై కోడి గుడ్లతో దాడికి పాల్పడ్డారు. కండక్టర్ సోమయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్-సిటి ప్లాన్‌లో భారీ మార్పు

హైదరాబాద్ :హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ నేషనల్ పార్క్ చుట్టూ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలనుకున్న హెచ్-సిటి (హైదరాబాద్ క్రియేటివ్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్) ఇన్‌ఫ్రా ప్రాజెక్టులో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కీలక మార్పులు చేసింది. గతంలో ప్రతిపాదించిన పలు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల స్థానంలో ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని నిర్ణయించింది. పంజాగుట్ట-బంజారాహిల్స్ నుంచి జూబ్లీ హిల్స్ వైపు రవాణా సౌకర్యాన్ని మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ కొత్త ప్రతిపాదనను ముందుకు తెచ్చింది.ఈ సవరించిన ప్రతిపాదనకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎలివేటెడ్ కారిడార్ కోసం కొత్త డిజైన్లు, వ్యయ అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను కమిటీ ఆదేశించింది.కొత్త ప్రణాళిక ఇదే..తాజా ప్రతిపాదన ప్రకారం, పంజాగుట్ట సమీపంలోని ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ ప్రాంతం వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవున ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. దీని ద్వారా జూబ్లీహిల్స్,



హైటెక్ సిటీ-మాదాపూర్ ఐటీ కారిడార్ వైపు వాహనదారులు ఎలాంటి సిగ్నల్స్ లేకుండా వేగంగా ప్రయాణించేందుకు వీలు కలుగుతుంది.ప్రణాళిక మార్పునకు కారణాలుకేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్-సిటి ప్రాజెక్టులో ఇది ఒక ప్రధానమైన మార్పు. గతంలో పార్క్ చుట్టూ ఉన్న కీలక జంక్షన్ల వద్ద జీహెచ్ఎంసీ పలు స్టీల్ ఫ్లైఓవర్లు, డైరెక్షనల్ అండర్‌పాస్‌లను నిర్మించాలని ప్లాన్ చేసింది. ప్యాకేజీ ×, ×× కింద అంచనా వ్యయం మొదట రూ. 826 కోట్లు కాగా, తర్వాత అది రూ. 1,090 కోట్లకు పెరిగింది. అయితే, ఈ ఏడాది ఆగస్టులో కేబీఆర్ పార్క్ చుట్టూ క్లాక్‌వైజ్ వన్‌వే ట్రాఫిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. నిర్మాణ పనుల కోసం తాత్కాలికంగా మొదలుపెట్టిన ఈ విధానం వల్ల ట్రాఫిక్ కదలికలు మెరుగుపడినట్లు అధికారులు గుర్తించారు. దీంతో, తొలుత ప్రతిపాదించిన అన్ని గ్రేడ్ సెపరేటర్లు అవసరమా అనే దానిపై పునరాలోచనలో పడ్డారు.దీనికి తోడు, పాత ప్రాజెక్టుకు పర్యావరణ, న్యాయపరమైన చిక్కులు కూడా ఎదురయ్యాయి. కేబీఆర్ పార్క్ ఎకో-సెన్సిటివ్ జోన్ పరిధిలో చెట్ల నరికివేత, తరలింపుపై స్టే రావడంతో పనులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ తన ప్రణాళికను సవరించింది.ప్రస్తుతానికి స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపినప్పటికీ, ఇది తుది నిర్మాణ ప్రణాళిక కాదు. దీనికి సంబంధించిన పూర్తిస్థాయి ఇంజనీరింగ్ డిజైన్లు, సవరించిన వ్యయ అంచనాలు ఇంకా సిద్ధం కావాల్సి ఉంది. అనంతరం ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపి, ఈపీసీ కమిటీ, జీహెచ్ఎంసీ జనరల్ బాడీ ముందు ఉంచుతారు. ఈ మార్పులతో హైదరాబాద్‌లోని అతిపెద్ద రోడ్డు ఇన్‌ఫ్రా ప్రాజెక్టులలో ఒకటైన హెచ్-సిటి స్వరూపం గణనీయంగా మారనుంది.

పేర్లు తొలగించాలంటూ ప్రింటెడ్ దరఖాస్తులు - అనుమానాలు రేకెత్తిస్తున్న ఫారం-7



హైదరాబాద్ :రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఫారం-6 దరఖాస్తులు వస్తాయని ఎదురు చూస్తున్న తరుణంలో మరో కొత్త సమస్య ఎదురైంది. అనేక ప్రాంతాల్లో ఓటర్ల జాబితాలో వివిధ వ్యక్తుల పేర్లు తొలగించాలంటూ దరఖాస్తులు వస్తుండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.సర్‌లో భాగంగా రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఎవరి పేర్లు తొలగించాలో పేర్కొంటూ ప్రింటెడ్ ఫారం-7 పత్రాలు లభించడం చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ పరిధిలోని ముషీరాబాద్ నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ పరిధిలో మూడు రోజుల కిందట ఈ పత్రాలు లభించాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల విభాగం నేతలు ఫిర్యాదు చేశారు.రాజధాని నగరంలోని బహదూర్?పుర నియోజకవర్గంలో ప్రింటెడ్? పారం-7 పత్రాలు శుక్రవారం దర్శనమిచ్చాయి. తాజాగా శనివారం గోషామహల్? నియోజకవర్గంలోనూ లభించాయి. దీంతో అసలు ఈ పత్రాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి. ఎవరు వీటిని ప్రింట్? చేస్తున్నారు. బీఎల్?వోలకు ఎవరు ఇస్తున్నారు. ఎవరైనా ప్రణాళిక ప్రకారం చేస్తున్నారా అనే అనుమానం రాజకీయ పార్టీల్లో నెలకొంది.

పోలీస్ అవ్వాలనుకుంటున్నారా సూర్యాపేటలో 45 రోజుల పాటు ఉచిత శిక్షణ

హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం ఎస్సై, కానిస్టే బుల్ భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనికి సంబంధించిన దరఖా స్తు ప్రక్రియ సైతం పూర్తయింది. ఈ నేపథ్యంలో అనేక మంది నిరు ద్యోగులు హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల్లోని కోచింగ్? సెంటర్లలో రూ.వేల్లో ఖర్చు చేస్తూ అక్కడే హాస్టల్?లో చదువుకుంటూ, శిక్షణ తీసుకుంటున్నారు.నిరుపేద యువత ఆర్థిక భారంతో శిక్షణ పొందలేకపోతున్నారు. ఇలాంటి అభ్యర్థుల కోసం సూర్యాపేట జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్?



శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా 45 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. గతంలోనూ ఇక్కడ శిక్షణ తీసుకున్న అనేక మంది నిరుద్యోగ యువత ఉద్యోగాలు సాధించారు.ఇక్కడ శిక్షణ తీసుకోవడం ద్వారా రాత పరీక్షకు అవసరమైన స్టడీ మెటీరియల్? అందిస్తారు. దీనితో పాటు నిష్ణాతులతో శిక్షణ అందిస్తారు. దేహదారుఢ్యానికి సంబంధించి రన్నింగ్?, లాంగ్? జంప్?, హై జంప్? వంటి వాటిలో శిక్షణ ఇస్తారు. దీనికి అర్హులుగా గుర్తించేందుకు ముందుగా ఎంపిక పరీక్ష నిర్వహిస్తారు.దీనిలో అధిక మార్కులు సాధించిన అభ్యర్థుల్లో 400 మందిని శిక్షణకు ఎంపిక చేస్తారు. ఈ పరీక్షను ఉదయం 10.30 నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తారు. దీనికి హాజరయ్యే అభ్యర్థులు రిక్రూట్‌మెంట్ బోర్డుకు సమర్పించిన ఉద్యోగ దరఖాస్తు, ఉచిత శిక్షణకు దరఖాస్తు, ఆధార్ కార్డు జిరాక్స్? తీసుకు రావాల్సి ఉంటుంది.

హైదరాబాద్‌లో రూ.50 వేల కోట్ల భూమిపై పెద్దల కన్ను - 286 ఎకరాలు రాజీతో కొట్టేసేందుకు కుట్ర

హైదరాబాద్ :చీమలు పెట్టిన పుట్టల్ని పాములు ఆక్రమించినట్లు పైసాపైసా కూడబెట్టి సామాన్యులు కొనుకున్న స్థలాలను బడా వ్యక్తులు సొంతం చేసుకునేందుకు కుయుక్తులు చేస్తున్నారు. రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున రూ.వేల కోట్ల విలువైన భూములను కొట్టేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఇప్పటికే కొంతమంది ఇళ్లు నిర్మించుకుని నివసిస్తుండగా, వారిని సైతం బెదిరిస్తున్నారు. ఎలాంటి హక్కులు లేకుండా రాత్రికి రాత్రే ప్రహరీ నిర్మాణాలు చేపట్టి రూ.కోట్లు ఖర్చు పెట్టి ప్రభుత్వ వ్యవస్థలను అదుపులోకి తెచ్చుకున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఎప్పుడో దశాబ్దాల కింద ఇళ్ల స్థలాలను కొనుగోలు చేసిన మధ్య తరగతి ప్రజలు ఇప్పుడు రాజకీయ నేతల ఒత్తిడిలో నలిగిపోతున్నారు. ఈ భూ వ్యవహారంలో అధికార పార్టీ కీలక వ్యక్తి, ప్రతిపక్షంలో ఉన్న పలువురు నేతలు, పక్క రాష్ట్రానికి చెందిన వైఎస్సార్?సీపీ నేత ఒకరు సూత్రధారులుగా ఉన్నట్లు తెలిసింది. భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి చెందిన 286 ఎకరాలను వివాదాస్పదం చేసి ప్రత్యామ్నాయ రిజిస్ట్రేషన్? డాక్యుమెంటు సృష్టించి భూమి హక్కులు పొందాలని చూస్తున్నారు. కోర్టుల పేరుతో తిప్పలు పెడుతున్నారు. ఇప్పటికే 22 ఎకరాలకు సంబంధించి మధ్యవర్తిత్వం ద్వారా




సెటిల్‌మెంట్? అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ సభ్యులు తమకు న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగారు.ఈ భూమి అసలు కథ ఇదీహైదరాబాద్?లో నివేశన స్థలాల కోసం కొంతమంది చిరుద్యోగులు, మధ్య తరగతి ప్రజలు కలిసి 1961లో భాగ్యనగర్ హౌసింగ్ కో ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసి దీని ఆధ్వర్యంలో కూకట్‌పల్లి సర్వే నం.1007లో 286 ఎకరాల భూమిని కొనుగోలు చేయడానికి నిర్ణయించుకున్నారు. దీనికి హక్కుదారు నవాబ్ రియాజ్ యార్ జంగ్ అనే వ్యక్తి నుంచి 1974లో కొనుగోలుకు సిద్ధమై వారి వార సుల నుంచి అగ్రిమెంట్ కూడా పొందారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కొంత జాప్యం జరిగింది. చివరకు 1991 నుంచి 1998 మధ్య కాలంలో కోర్టు ద్వారా వారికి 70 ఎకరాలు, 50 ఎకరాలు, 25 ఎకరాలు, 22 ఎకరాల చొప్పున మొత్తం 167 ఎకరాలు రిజిస్టర్ అయ్యాయి. మిగిలిన 119 ఎకరాలను రిజిస్టర్ చేయలేదు. ఈ స్థలాల్లో కొంతమంది ఇప్పటికే తమ ఇళ్లను నిర్మించుకున్నారు. కొన్ని ఖాళీగా ఉన్నాయి.హైటెక్ సిటీ నిర్మాణంతో భూములకు రెక్కలుమాదాపూర్‌లో హైటెక్ సిటీ నిర్మాణంతో ఈ ప్రాంతంలో భూముల ధరలకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. హైటెక్ సిటీకి అత్యంత సమీపంలో ఉన్న ఈ భూములపై కొంతమంది బడాబాబుల చూపు పడింది. సొసైటీ భూములను సొంతం చేసుకోవాలనే ఉద్దేశంతో ఫేక్? డాక్యుమెంట్లు సృష్టించారు. ఏపీకి చెందిన ఓ ప్రముఖ సిమెంట్ కంపెనీ అధినేత ఇందులో ముఖ్య పాత్ర పోషించాడు. జంగ్ తన భూమిని తన దగ్గర సర్వెంట్‌గా పని చేస్తున్న వలీమ్ అహ్మద్‌కు నోటి మాటగా బహుమతిగా ఇచ్చినట్లు, తిరిగి అతని నుంచే కొనుగోలు చేసినట్లు ఓ సాదా కాగితం బయటకు వచ్చింది.దాన్ని జంగ్ మనవడు హషీమ్ రిజిస్టర్ చేయించినట్లు అన్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ఒకటి పుట్టింది.

ఫామ్ 7తో ఓట్లు తొలగించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర

హైదరాబాద్, అక్టోబర్ 04:

ఓటర్ల జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ హైదరాబాద్ లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫామ్ 7 ద్వారా ఓట్లు తొలగించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లో ఎంపీ ఒవైసీ మాట్లాడుతూ.. ఫలానా ఓటర్ పేరు తొలగించాలని ఫామ్ 7 సమర్పిస్తున్నారని తెలిపారు. కానీ ఆ అప్లికేషన్ ఎవరూ ఇచ్చారో వివరాలు వద్ద ఉండటం లేదని పెదవి విరిచారు.దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘం (ఈసీ)ని ఆయన డిమాండ్ చేశారు. ఈ డ్రామా ఇలాగే కొనసాగితే.. దేశ రాజధాని న్యూఢిల్లీలోని



జంతర్ మంతర్‌ను మించి హైదరాబాద్‌లో ఆందోళనలు చేస్తామని ఈసీని అసదుద్దీన్ ఒవైసీ హెచ్చరించారు. ఈ అంశంపై ఎంఐఎం మౌనంగా ఉండబోదని ఈసీకి ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ స్పష్టం చేశారు.మరో వైపు మహారాష్ట్ర పర్యటనలో భాగంగా శనివారం ఎస్ఐఆర్ ప్రక్రియపై అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియతో దొడ్డిదారిన జాతీయ పౌర పట్టిక (ఎన్ఆర్సీ)గా మార్చాలని చూస్తుందని మండిపడ్డారు. తమ పార్టీ మొదటి నుంచి ఈ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా ఎన్ఆర్సీ అమలు చేయడానికి ఇదే ప్రక్రియను ప్రాతిపదికగా తీసుకుంటారని ఆందోళన వ్యక్తం చేశారు.దీని వల్ల సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడతారని అన్నారు. ఈ ఎస్ఐఆర్‌ను తేలికగా తీసుకోవద్దని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం జరిగినా ఓటు హక్కుతోపాటు పౌరసత్వం కూడా కోల్పోయే ప్రమాదం ఉందని ప్రజలను ఎంఐఎం చీఫ్ ఒవైసీ హెచ్చరించారు.

ఇండిగో విమానానికి తృటిలో తప్పిన ప్రమాదం



హైదరాబాద్, అక్టోబర్ 04

:ఇండిగో విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. పుణె నుంచి హైదరాబాద్ వస్తున్న ఇండిగో 6ఇ352 విమానాన్ని గాలిలో పక్షి ఢీ కొట్టింది. దీంతో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించి.. విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ చేశారు. అనంతరం విమానాన్ని నిపుణులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విమానం ముందు భాగంలో సొట్ట ఏర్పడినట్లు గుర్తించారు.పక్షి ఢీకొనడం వల్లే ఈ నష్టం జరిగినట్లు నిపుణులు ప్రాథమికంగా నిర్ధారించారు. పైలట్ అప్రమత్తతో వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పిందని తెలుస్తోంది. మరో వైపు విమానంలో తలెత్తిన సాంకేతిక కారణాల వల్ల చండీగఢ్ సర్వీసును నిలిపివేస్తున్నట్లు విమానాశ్రయం అధికారులు వెల్లడించారు.

రైతులకు సరిపడా విద్యుత్ అందించాలని బీఆర్ఎస్ శ్రేణుల నిరసన



సూర్యాపేట : రైతులకు వ్యవసాయానికి సరిపడా కరెంటు అందించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్ తండ వద్ద ఉన్న సబ్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కరెంటు కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయని వాపోయారు.అసలే వర్షాకాలంలో వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నకు, కరెంటు కోతలు మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

వెయ్యిరోజులు దాటినా 6 గ్యారెంటీల అమల్లో రేవంత్ సర్కార్ విఫలం

హైదరాబాద్ సిద్దిపేట జిల్లా, అక్టోబరు 4 : కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీలకు ప్రతి ఏడాది రూ.4 వేల కోట్ల బడ్జెట్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీలకు రూ.1,800 కోట్ల వరకు ఖర్చు చేశామని తెలిపారు. తెలంగాణ తురక కాశ సంక్షేమానికి చేయూత కార్యక్రమంలో భాగంగా గజ్వేల్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా 90 మంది కాశ కార్మికులకు స్టోన్ కటింగ్ మిషన్లను హరీశ్‌రావు (ఆదివారం) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో మైనారిటీల సంక్షేమానికి కేటాయింపులు, ఖర్చు తగ్గాయని చెప్పుకొచ్చారు.మైనారిటీ గురుకులాల నిర్వహణ గాడితప్పిందని.. విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని హరీశ్‌రావు అన్నారు. విదేశీ విద్య కోసం మైనారిటీ విద్యార్థులకు అందుతున్న స్కాలర్‌షిప్‌లు సకాలంలో ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. మైనారిటీ కార్పొరేషన్ ఉద్యోగులకు



నెలలుగా జీతాలు అందడం లేదని చెప్పారు. ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు ఏడాదిగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. మల్లన్నసాగర్‌ను కేసీఆర్ అద్భుతంగా నిర్మించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో గజ్వేల్ రూపురేఖలు మారిపోయాయని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌తో గజ్వేల్‌కు సాగునీరు అందించే ప్రయత్నం చేశామని వెల్లడించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు ఎత్తితే మల్లన్నసాగర్‌కు నీరు వస్తుందని వివరించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు ఎత్తకపోవడంతో మల్లన్నసాగర్‌కు నీరం దడం లేదని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం కూలిపోయిందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. మల్లన్నసాగర్ పనుల్లో ఇంకా 5 శాతం వరకు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. కోర్టు కేసులు పరిష్కరించి మిగిలిన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మల్లన్నసాగర్ నీటిని హైదరాబాద్‌కు తరలించేందుకు భారీ పైపులైన్లు వేశారని చెప్పారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. నిర్వాసితులకు కేసీఆర్ హయాంలో ఇళ్లు, మౌలిక వసతులు కల్పించామని ప్రస్తావించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు ఏమైందని ప్రశ్నల వర్షం కురిపించారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్నారని, వెయ్యి రోజులు దాటినా ఎందుకు అమలు చేయట్లేదని నిలదీశారు. కల్యాణలక్ష్మి పథకాన్ని ఎన్నికల హామీ ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో 2.50 లక్షల మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు ఏటా రూ.2,600 కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు. కల్యాణలక్ష్మి చెక్కుల కోసం రాష్ట్రంలో 2 లక్షల మంది ఎదురుచూస్తున్నారని అన్నారు. పెళ్లిళ్లు చేసుకున్న పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి సాయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. కల్యాణలక్ష్మి బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పట్టుబట్టారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..